క్లుప్తంగా

ముగిసిన బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష

భువనగిరి: మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 6, 7, 8వ తరగతుల్లో ప్రవేశాలకు బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆయా కేంద్రాల్లో మొత్తం 1,575 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1,375 మంది విద్యార్థులు హాజరు కాగా.. 200 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కన్వీనర్ వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు.

బీజేపీలో చేరిక

బీబీనగర్: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి కోరారు. బీబీనగర్ మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన రొంపి బాలచందర్‌తో పాటు మరో 10మంది బుధవారం ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాశబోయిన సాయి, మెటుట వినోద్, బొర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కమలమ్మకు నివాళి

వలిగొండ: మండలంలోని దాసిరెడ్డిగూడేనికి చెందిన కొమిరెల్లి కమలమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యానికి గురై మృతిచెందింది. బుధవారం ఆమె మృతదేహానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పోలు నాగయ్య, నరోత్తంరెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండల పరిధిలోని దామెర గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మున్సిపల్, మండల కాంగ్రెస్ కమిటీలను ప్రకటించారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఎండీ ఖయ్యూం, ముప్పిడి సైదులుగౌడ్, కేతరాజు అచ్చయ్య, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్ తదితరులున్నారు.

పునరావాస కేంద్రం వద్ద వసతులు కల్పించాలి



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కృష్ణ

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం పునరావాస కేంద్రం వద్ద అధికారులు వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత 15 సంవత్సరాలుగా గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. కళాశాల మైదానం అభివృద్ధి చేస్తుండగా.. వారికి సింగన్నగూడెం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో గుడిసెలు వేసుకోవాలని అధికారులు సూచించారని, కానీ ఆ స్థలంలో రాళ్లు, గుట్టలు ఉండడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు మంచి నీరు, విద్యుత్ తదితర వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చింతల శివ, మహేశ్, యాదగిరి, యాకుబ్ ఉన్నారు.

ఇబ్బందులు తొలగించాలి

మోటకొండూర్: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గ్యార నరేష్ అన్నారు. బుధవారం మోటకొండూర్ మండలంలోని దిలావర్‌పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడుగుల రాజ్‌కుమార్, గంపల రంజిత్, రగాళ్ల విజయ్, గ్యార ప్రవీణ్, కరకాల శ్రీధర్, సురేందర్ తదితరులున్నారు.

కార్మికుల శ్రమను దోచుకుంటున్న కేంద్రం

సంస్థాన్ నారాయణపురం: కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను, హక్కులను రద్దు చేసి, కార్మికుల శ్రమను దోచుకుంటుందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ ఆరోపించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూల ఆధ్వర్యంలో లచ్చమ్మగూడెంలో బుధవారం నిర్వహించిన మేడే ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బీబీనగర్: మండలంలోని జమీలాపేట గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులను బుధవారం ఎంపీపీ సుధాకర్‌గౌడ్ పరిశీలించారు. అదేవిధంగా మక్తా అనంతారం గ్రామ శివారులోని బునాదాగాని కాల్వ కల్వర్టును సందర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌లు ప్రేమలత, లావణ్య, ఎంపీటీసీ విజయలక్ష్మి తదితరులున్నారు.

టెన్త్‌లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



ధరణి (10 జీపీఏ)



ఎస్.శైలజ (10జీపీఏ)



ఈ.శ్రావణి, (10 జీపీఏ)



అరుణ్ (9.8 జీపీఏ)



వల్లాల రక్షిత, (9.8)



మచ్చ సిరి చందన, (9.8)

భువనగిరి: పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 17 పాఠశాలలకు చెందిన 440 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 301 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. 68.04 ఉత్తీర్ణత శాతం నమోదైంది.

భూదాన్‌పోచంపల్లిలో 93.2 శాతం ఉత్తీర్ణత

భూదాన్‌పోచంపల్లి: పదో తరగతి ఫలితాల్లో భూదాన్‌పోచంపల్లి మండలం 93.2 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండల వ్యాప్తంగా 529 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 493 మంది పాసైయ్యారు. కాగా.. పోచంపల్లి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన శైలజ(10/10 జీపీఏ), మోడల్ స్కూల్‌కు చెందిన చందన (10/10 జీపీఏ) సాధించారు.

మోటకొండూర్‌లో..

మోటకొండూర్: పదో తరగతి ఫలితాల్లో మోటకొండూర్ మండల విద్యార్థులు 97.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని మహా త్మాజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించటంతోపాటు విద్యార్థిని హరిణి 10జీపీఏ సాధించింది.

మోత్కూరులో..

మోత్కూరు: మండలంలోని మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో 171 మంది విద్యార్థులకు 133 మంది ఉత్తీర్ణత సాధించగా 77.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కస్తూర్బా గాంధీ బాలికల, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ మోత్కూరు పాఠశాలల్లో మొత్తం 121 మంది విద్యార్థులకు గాను 69 మంది ఉత్తీర్ణులై 57.02 శాతం ఉత్తీర్ణత సాధించారు. మోత్కూరు జెడ్పీహెచ్‌ఎస్ ఇంగ్లీష్ మీడియంలో 77 మంది విద్యార్థులకు 68 మంది ఉత్తీర్ణులు కాగా 88.3 శాతం ఉత్తీర్ణత సాధించారు.

రాజాపేటలో..

రాజాపేట: మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన మచ్చ సిరిచందన 9.8 జీపీఏ సాధించింది. మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. 300 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వారిలో 230 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 76.67 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా.. నెమిల ఉన్నత పాఠశాల వరుసగా 5వ సారి 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండలం పదో తరగతి ఫలితాల్లో 96.43శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలోని 9 పాఠశాలల్లో 421మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా, 406మంది ఉత్తీర్ణత సాధించారు. సర్వేల్ గురుకుల పాఠశాలకు చెందిన సీహెచ్ వినోద్ 10జీపీఏ సాధించాడు.

యాదగిరిగుట్టలో 90.30శాతం ఉత్తీర్ణత

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 330 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 298 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 90.30 నమోదైంది. ప్రైవేట్ పాఠశాలల్లో 199 మందికి 199 మంది విద్యార్థులు పాసైనట్లు ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు. ఇక.. కాచారం, చొల్లేరు జెడ్పీ ఉన్నత పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఆత్మకూరులో గతంలో కంటే తక్కువ

ఆత్మకూరు(ఎం): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆత్మకూరు(ఎం) మండలం గతంలో కంటే ఈసారి తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 214 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 91 మంది పాసయ్యారు. గత సంవత్సరం 82.94 శాతం నమోదు కాగా ఈ సారి 42.52 ఉత్తీర్ణత శాతం నమోదైంది.

బీబీనగర్‌లో 245మందికి 198మంది పాస్

బీబీనగర్: మండలంలోని జెడ్పీ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు మొత్తం 245మంది పరీక్ష రాయగా 198మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

తుర్కపల్లిలో బాలికలే టాప్..

తుర్కపల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తుర్కపల్లి మండలంలో బాలికలే మొదటి స్థానంలో నిలిచారు. బాలురు 167 మంది, బాలికలు 208 మంది, మొత్తం 375 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. బాలురు 85 మంది, బాలికలు 142 మంది, మొత్తం 227 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 50.90, బాలికల ఉత్తీర్ణత శాతం 68.27, మండల వ్యాప్తంగా 60.53 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గుండాలలో..

గుండాల: మండలంలోని 213 మంది విద్యార్థులకు 183 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 85.92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మండలంలోని వెల్మజాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వల్లాల రక్షిత 9.8 ఉత్తీర్ణత సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు.

బొమ్మలరామారంలో..

బొమ్మలరామారం: మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి అరుణ్ 9.8 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచాడు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 456 మంది విద్యార్థులకు 311 మంది పాసయ్యారు. ఉత్తీర్ణత శాతం 68.20 నమోదైంది. మోడల్ స్కూల్‌లో 81 మందికి 69 మంది, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో 41 మంది విద్యార్థినులకు 17 మంది, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో 79 మందికి 71 మంది ఉత్తీర్ణత సాధించారు.

ఆలేరు సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో..

ఆలేరురూరల్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీఎచ్. స్పందన, ఈ.శ్రావణి, ధరణిలు 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ శీలం సునీత తెలిపారు. పాఠశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తంగా ఆలేరు మండలంలోని ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలలో కలిపి పదో తరగతి చదువుతున్న బాలికలు 98.85 శాతం, బాలురు 97.37 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తంగా 97.91 శాతం సాధించారని మండల విద్యాధికారి జంగిటి కృష్ణ పేర్కొన్నారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రలంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో టి . లక్ష్మిపన్న 9.7 జీపీఏతో మండల మొదటి స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

సత్తా చాటిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు



జి.హర్షిని (10 జీపీఏ)



ఏ.వర్షిత (10 జీపీఏ)

భువనగిరి టౌన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో భువనగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. జి.హర్షిని, ఏ.వర్షితలు 10 జీపీఏ సాధించారు. డి.భానుప్రియ, కె.ఊమేష్‌చంద్ర 9.8 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అఖిల, కరస్పాండెట్ వరలక్ష్మి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

నూరుశాతం ఉత్తీర్ణత



గవ్వల శ్రావ్య (10జీపీఏ)



కనుతాల సాయిశ్రీ (10)

రామన్నపేట: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జనంపల్లి బాలికల గురుకుల పాఠశాల, కొమ్మాయిగూడెం ఉన్నత పాఠశాల నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. జనంపల్లి గురుకుల పాఠశాలకు చెందిన గవ్వల శ్రావ్య 10/10జీపీఏ సాధించింది. వెల్లంకి ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.శృతి 9.8 జీపీఏ, జనంపల్లి గురుకుల పాఠశాలకు చెందిన అంగోతు అనూష 9.8 జీపీఏ సాధించారు. అదే విధంగా కృష్ణవేణి హైస్కూల్‌కు చెందిన కనుతాల సాయిశ్రీ, 10/10జీపీఏను సాధించింది.

చౌటుప్పల్ బాలికల గురుకులంలో ఉత్తమ ఫలితాలు



శ్రీవల్లి (10)



ప్రణవి (10)



సుష్మిత (10)



ప్రశాంతి (10)



ప్రవళ్లిక (10)



శిరీష (10)

చౌటుప్పల్: చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకులం నూరుశాతం ఫలితాలు సాధించింది. 82మంది పరీక్ష రాయగా అందరు పాసయ్యారు. అఖిల, ప్రణవి, సుష్మిత, ప్రశాంతి, ప్రవళ్లిక, శిరీష, శ్రీవల్లిలు 10 జీపీఏ సాధించారు.

అవినీతి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్: దళితబంధు లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఎమ్మెల్యేలపై వెంటనే చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. మంగళవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుని సీఎం కేసీఆర్ తన నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, రామకృష్ణ, రాంచందర్, నరేందర్, ఉపేందర్, మధు, జహంగీర్, సతీష్, నరేష్, ముత్యాలు, లింగస్వామి, వంశీ ఉన్నారు.

బీమా చెక్కు పంపిణీ

గుండాల: మండల కేంద్రానికి చెందిన కొయ్యడ రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయనకు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కు మంజూరైంది. ఈ చెక్కును మృతుడి భార్య కొయ్యల కవితకు ఎమ్మెల్యే గొంగిడి సునీత బుధవారం అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ సుశీల, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఇంటి నిర్మాణానికి మున్సిపల్ బోరు నీరు వినియోగం



మున్సిపల్ బోరుకు పెట్టిన పైపులు

భువనగిరిటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌బీనగర్‌లో అధికారులు నిర్లక్ష్యం కారణంగా మున్సిపల్ బోరు నీటిని ప్రజల అవసరాలకు కాకుండా, ప్రైవేట్ వ్యక్తులు తమ ఇంటి నిర్మాణ పనులకు వినియోగించుకుంటున్నారు. ఆర్‌బీనగర్ పరిధిలో 35వ వార్డు, 18వ వార్డుల్లో వేసవిలో నీటి ఎద్దడి ఉంటుంది. దీంతో కాలనీలో ఉన్న చేతిపంపునకు మోటార్ బిగించి, కాలనీ వాసులు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేశారు. ఇది ఆసరాగా చేసుకున్న కొంతమంది ప్రత్యేక పైపులైన్ వేసుకుని నీటిని నేరుగా తమ ఇళ్ల నిర్మాణానికి వాడుతున్నారు. దీంతో నీటిని కాలనీవాసులు పట్టుకునేందుకు వీలు లేకుండా పోతుంది. బోరుకు సంబంధించిన కరెంటు బిల్లును మున్సి పాలిటీ అధికారులే చెల్లిస్తున్నారు. ట్యాంకు నిర్మించి, బోరు నీటితో నింపేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీలో వందశాతం సీసీ రోడ్లు, డ్రైయినేజీలు నిర్మించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో వెంకటరమణ కాలనీ, ఆదర్శనగర్‌లో రూ.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ పైప్‌లైన్, రాంనగర్‌లో రూ.10లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, కర్నాటి రవీందర్, దొడ్డమోని ప్రభాకర్, కొంక లక్ష్మీనారాయణ, సీత కృష్ణ, గంజి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వలిగొండ: వలిగొండలో షాదీఖానాతోపాటు, ఈద్గా స్థలాలకు ప్రహరీ, శ్మశాన వాటిక నిర్మించాలని మండల కేంద్రానికి చెందిన ముస్లింలు కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో బుధవారం ఇందూరు విద్యాసంస్థల అధినేత రేపాక ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. వారిలో అఖిల్ పాషా, సమ్మద్, షరీఫ్, దాదా, హఫీజ్, అఫ్రోజ్, ఫక్రోద్దీన్, ముఝాఫర్, వలి, అజాం తదితరులున్నారు.

ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: ప్రతిపక్షాల కుట్రలను ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన ప్రైవేట్ పీఈటీల సంఘం జిల్లా అధ్యక్షుడు బీబీనగరం లక్ష్మణ్, రామ్‌లక్ష్మణ్, యువసేన వ్యవస్థాపకుడు బీబీనగరం రాములుతో పాటు వివిధ పార్టీల యువకులు, మహిళలు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గొంగిడి మహేందర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, సర్పంచ్ కొండం అరుణ అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్ పుట్ట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వర్గం నరహరి, గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, రైతు బంధు కన్వీనర్ మిట్ట వెంకటయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు కవిడె మహేందర్, నాయకులు తదితరులున్నారు.

రేషన్ దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలి

చౌటుప్పల్: చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న నూతన రేషన్ దుకాణాల్లో డీలర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా 34 దుకాణాలు ఉన్నాయని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలంలో మసీదుగూడెం, లింగారెడ్డిగూడెం, మల్కాపురం, చౌటుప్పల్-1, జైకేసారం-2, నారాయణపురంలో లింగవారిగూడెం, డాకుతండా, వెంకంబావితండా, గుడితండా, తుంబావితండా, కడపగండితండా, సీత్యాతండా, చిల్లాపురం-2, రామన్నపేటలో తుమ్మలగూడెం-2, దుబ్బాక, కొమ్మాయిగూడెం, ఎల్లంకి-01, ఎల్లంకి-03, వలిగొండ మండలంలో నర్సాపురం, దుప్పల్లి-02, చిత్తాపురం, దాసిరెడ్డిగూడెం, వెల్వర్తి-01, నర్సాయిగూడెంలు దుకాణాల కోసం దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జూన్ 9లోపు ప్రభుత్వ సెలవు దినాల్లో మినహాయించి ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: మండలంలో ఖాళీగా ఉన్న 9 రేషన్ షాపులలో డీలర్ల నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని తహసీల్దార్ వీరాబాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివారెడ్డిగూడెం (ఓసీ జనరల్), మామిళ్లగూడెం (ఓసీ జనరల్), దంతూర్ (ఓసీ జనరల్), దోతిగూడెం (ఓసీ మహిళ), ధర్మారెడ్డిపల్లి (ఓసీ మహిళ), అంతమ్మగూడెం (బీసీ-ఎ), పెద్దగూడెం (ఈడబ్ల్యూఎస్), కప్రాయిపల్లి (ఈడబ్ల్యూఎస్ మహిళ), సాయినగర్ (వినికిడి లోపం కలిగిన దివ్యాంగులు) రిజర్వ్ చేయబడిందని పేర్కొన్నారు.

ఆత్మకూరులో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ శిబిరం

ఆత్మకూరు(ఎం): ఉచిత బస్‌పాస్‌లను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాసగౌడ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉచిత బస్ పాస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మహేష్, సీఐ ప్రశాంత్, బస్‌పాస్ ఇన్‌చార్జ్ రవీందర్, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు కట్టకోల హన్మంతు గౌడ్, దొంతరబోయిన భాస్కర్, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు రచ్చ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



వలిగొండలో పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరిటౌన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి ఆరోపించారు. కార్యదర్శులు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి, వారి సమ్మెను విరమింపచేయాలని బుధవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, సభ్యులు మల్లేష్, అశోక్, ఎల్లయ్య, వెంకటేష్, యాదగిరి, కృష్ణ ఉన్నారు.

వలిగొండలో...

వలిగొండ: సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వలిగొండలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీడీఓ గీతారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారిలో పార్టీ మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, కల్కూరి రామచందర్, గర్దాసు నరసింహ, ధ్యానబోయిన యాదగిరి, రేకల లక్ష్మీనారాయణ, దండం నర్సిరెడ్డి, తండా వెంకటేష్, జరుగుమల్ల శ్రీకాంత్, చేగూరి మల్లయ్య, సత్తయ్య తదితరులున్నారు.

చౌటుప్పల్‌లో...

చౌటుప్పల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం మున్సిపల్, మండల కార్యదర్శులు బండారు నర్సింహ, గంగదేవి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపి, మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారిలో ఎండీ పాషా, బూర్గు కృష్ణారెడ్డి, బత్తుల దాసు, చెన్నగోని వెంకటేశం, యాట బాలరాజు, బాలయ్య, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పెంటయ్య, జాని తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

→ పని ప్రదేశాల్లో జాగ్రత్త వహించాలి

భువనగిరిటౌన్: ఎండ తీవ్రతను దృష్టి ఉంచుకుని కార్మికులు పని చేసే ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కార్మిక శాఖ అధికారి మహ్మద్ మొయిజ్‌వుద్దీన్ అన్నారు. భువనగిరి పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికుల కోసం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, నరేష్, కుమార్, స్వామి, బాలు, శ్రీనివాస్, నాగరాజు, శేఖర్, రాజు ఉన్నారు.

→ ధోబీఘాట్ పనులు ప్రారంభించాలని వినతి

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో ధోబిఘాట్ నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతూ రజక సంఘం నాయకులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. వారిలో కౌన్సిలర్ దండ హిమబిందు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు మలిగె నర్సింహ, బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు బీమగోని శ్రీరాములు తదితరులున్నారు.

→ మండల స్థాయిలో సీఎం కప్ టోర్నీ

రామన్నపేట: మండల కేంద్రంలో ఈనెల 17,18 తేదీల్లో సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం తెలిపారు. దీని నిర్వహణకు బుధవారం రామన్నపేట మండల పరిషత్‌లోని తన చాంబర్‌లో అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 15వ తేదీలోగా వ్యాయామ ఉపాధ్యాయులు మణి (99127 79091), శ్రీనివాస్(98662 45351)ల వద్ద టీం పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

→ క్రీడల నిర్వహణపై సమీక్ష

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 17వరకు నిర్వహించే మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహణపై ఎంపీపీ గుత్త ఉమాదేవి బుధవారం క్రీడల నిర్వహణ కమిటీతో సమీక్ష నిర్వహించినారు. సర్వేల్ గురుకుల పాఠశాలలో క్రీడలు నిర్వహించాలని తీర్మానం చేశారు. సమావేశంలో అడిషనల్ పీడీ సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎంపీడీఓ రాములు, ఎంపీఓ నర్సింహారావు, ఏఎస్ఐ మహేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు చిలుదేరు సైదులు, ఆర్వీసీ క్రీడాకారుడు దేప క్రాంతికుమార్‌రెడ్డి, వెంకటేశం తదితరులున్నారు.

→ క్రీడల నిర్వహణకు సన్నాహక సమావేశం

బొమ్మలరామారం: మండల స్థాయిలో 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, డిప్యూటీ తహసీల్దార్ చారి, ఏఎస్ఐ సాగర్ రావు, జలాల్‌పూర్ జెడ్పీ హై స్కూల్ హెడ్‌మాస్టర్ పెండెం నాగార్జున, బీసీ హాస్టల్ పీఈటీ భాస్కర్ పాల్గొన్నారు.

→ సీఎం కప్ క్రీడాపోటీలు

తుర్కపల్లి: సీఎం కప్ క్రీడా పోటీలను మండల పరిధిలో మోడల్ స్కూల్లో నిర్వహించనున్నట్లు ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. క్రీడల్లో పాల్గొనే వారు ఈ నెల 12లోపు తమ జట్టు పేరును దశరథరెడ్డి పీఈటీ, ఫోన్ నంబర్ 99596 59780, మండల పరిషత్ కార్యాలయం టైపిస్టు సుదర్శన్ 94935 77202ను సంప్రదించాలని చెప్పారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ ఉమాదేవి, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కల్పన, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనర్సింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

→ పేర్లను నమోదు చేయించుకోవాలి

వలిగొండ : సీఎం కప్ క్రీడాపోటీలను వలిగొండ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 16, 17 తేదిల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గీతారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఆదివారం సాయంత్రం 5 గంటలలోపు వ్యాయామ ఉపాధ్యాయులు చండీదాస్(994864001) స్వామి రాజ్ (9440888962) ల వద్ద తమ పేర్లను నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.

→ ఘనంగా కంఠమహేశ్వరస్వామి కల్యాణం

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి కల్యాణాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకకు బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో గుండ్లపల్లి వెంకటేశ్వర్లు, పైళ్ల వెంకట్‌రెడ్డి, మల్లం భిక్షపతి, కూరెళ్ల యాదగిరి, ఈరగాని శ్రీనివాస్, సీస మంగయ్య, కూరెళ్ల మురళి తదితరులున్నారు.

→ దివ్యాంగులకు పని కల్పించాలి

భువనగిరిటౌన్: ఉపాధి హామీ పథకంలో భాగంగా దివ్యాంగులకు జాబ్‌కార్డు ఇచ్చి పని కల్పించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు సురుపంగ ప్రకాశ్, కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

→ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వలిగొండ : మండలంలోని పులిగిల్లకు చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేముల మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి డీసీసీ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన రూ.20 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. వారిలో వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, బుగ్గ వెంకటేశం, బత్తిని సహదేవ, జక్క జంగారెడ్డి, సంగపాక మధు, బుగ్గ ఉదయ్, చంద్రారెడ్డి, భాస్కర్ తదితరులున్నారు.

→ రైతులను ఆదుకోవాలి

భువనగిరి: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ కోరారు. ఈమేరకు బుధవారం భువనగిరి మార్కెట్ కమిటీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. వారిలో నాయకులు వెంకటేష్‌గౌడ్, సాయినివాస్, వాహెద్, రాకేష్, రమేష్, నవీన్ తదితరులున్నారు.

→ సీసీరోడ్డు పనులు ప్రారంభం

గుండాల: మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ తాండ్ర అమరావతి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ సుశీల, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్పోద్దీన్, ఎంపీడీఓ శ్రీనివాసులు, నాయకులు శ్రీనివాస్, రాములు, ఎండీ సిరాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

→ గ్రామాభివృద్ధికి నిరంతర కృషి

చౌటుప్పల్: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని దండుమల్కాపురం సర్పంచ్ ఎలువర్తి యాదగిరి అన్నారు. రూ.1.50కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతోపాటు గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వంగాల సైదిరెడ్డి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

→ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బొమ్మలరామారం: మండలంలోని చీకటిమామిడి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, ఎంపీటీసీ పద్మ పాచ్యా నాయక్ పాల్గొన్నారు.